ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక


## ఏడాదికి ఫ్రీగా
## రెండు గ్యాస్ సిలిండర్లు

**మహిళలకు నెలకు రూ.2,100**

ఝార్ఖండ్ ఓటర్లపై బీజేపీ వరాల జల్లు
ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా
ఓటర్లపై హామీల వర్షం... విపక్షాలపై విమర్శలు



2లో..

సంపుటి: 2 | సంచిక: 207 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 4 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# త్వరలో నూతన ఎనర్జీ పాలసీ
## సంకేతాలు ఇచ్చిన డిప్యూటీ సీఎం

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): త్వరలో నూతన ఎనర్జీ పాలసీని తీసుకు వచ్చేందుకు తెలంగాణ సర్కారు సన్నాహాలు చేస్తోంది. నూతన ఎనర్జీ పాలసీతో అన్ని వర్గాలకు ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన జరుగుతోంది. ఇందుకోసం విద్యుత్ రంగంలో నిష్ణాతులు మేధావులు ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో 35 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన వైటీపీఎస్ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు సందర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ కు రామగుండం నుండి సరఫరా అయ్యే బొగ్గు గూడ్స్ వ్యాగిన్‌కు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు. ప్లాంట్ ను సందర్శించిన మంత్రులు పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్ ను మంత్రులు ప్రారంభించారు. ఇప్పటికే రెండవ యూనిట్‌ను సెప్టెంబర్ 11న సింక్రనైజేషన్‌ను ప్రారంభించారు. త్వరలో ఎనర్జీ పాలసీని తీసుకు రానున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నూతన పాలసీపై అసెంబ్లీలో చర్చిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఈ నూతన పాలసీని తీసుకువస్తున్నట్లు భట్టి వెల్లడించారు. 2034-35 నాటికి రాష్ట్రంలో 31,809 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పాదకతను పెంచుతామని చెప్పారు. రాష్ట్ర అవసరాలకు కొరత లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తికి సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని భట్టి తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా 2025 మార్చి నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని అన్నారు.



# పైసా పైసా కూడబెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం
## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ చేసిన నిర్వాకం వల్ల పైసా పైసా కూడబెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో పడుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు. రాష్ట్రంలో ..మిగతా 2లో






# రెండో రాజధానిగా వరంగల్‌ను
# అభివృద్ధి చేస్తాం

### అందుబాటులోకి మరో ఎయిర్‌పోర్ట్
### కేంద్రం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తాం
### మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

వరంగల్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలోని భద్రకాళి అమ్మవారిని నేడు దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మాడవీధుల అభివృద్ధి పనులపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలయ మాఢవీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. అదేవిధంగా ఇక్కడి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని చెప్పారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి చెప్పారు. మరోవైపు జలాశయానికి సంబంధించిన వివరాలను అధికారులను అడగగా సరిగా స్పందించకపోవడంతో అధికారుల తీరుపై మంత్రి మండిపడ్డారు.

రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి : ఈ క్రమంలోనే మంత్రి రాష్ట్ర రాజధాని అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామంటూ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు నగరంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. త్వరలోనే నగరంలోని కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు.



# బంగ్లాదేశ్‌కు
# అల్టిమేటం

### ఏడో తేదీ లోపు బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సప్లయ్ నిలిపేస్తామన్న అదానీ పవర్

న్యూఢిల్లీ, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ గట్టి షాక్ ఇచ్చింది. బకాయిలు చెల్లించక పోవడంతో బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా తగ్గించిన అదానీ పవర్.. బకాయిల చెల్లింపునకు గడువు పెట్టింది. ఈ నెల ఏడో తేదీ లోగా బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపేస్తామని అల్టిమేటం జారీ చేసింది. ప్రస్తుతం అదానీ పవర్ సంస్థకు బంగ్లాదేశ్ ప్రభుత్వం రూ.7,200 కోట్లు (850 మిలియన్ డాలర్లు) బకాయి ఉంది. ఈ బకాయి చెల్లింపు విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని ..మిగతా 2లో

# బీసీ కులగణనకు డెడికేషన్ కమిటీ
## సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్ నివాసంలో బీసీ కులగణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా.. తెలంగాణలో బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. రేపటిలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్.. అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చెప్పుకొచ్చారు. కులగణనపై ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు రేపటిలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



# టీటీడీ ఛైర్మన్ కొత్త నిర్ణయం..
# రాజాసింగ్ స్పందన

### అసదుద్దీన్ ఒవైసీకి ఘాటు కౌంటర్

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): టీటీడీ ఛైర్మన్‌గా నియమితులైన బీఆర్ నాయుడు ఇటీవల చేసిన కామెంట్లపై సర్వత్రా చర్చ నడుస్తోంది. తిరుమలలో పనిచేసే ప్రతి ఒక్కరూ హిందువై ఉండాలని.. ఆయన చేసిన ప్రకటనపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీ కొత్త ఛైర్మన్ బీఆర్ నాయుడు తీసుకున్న నిర్ణయం సరైనదేని తమ మద్దతు ప్రకటించారు. ఇదే సమయంలో ఆ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీకి ఘాటు కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కొత్త ఛైర్మన్‌గా నియమితులైన బీఆర్ నాయుడు.. ఇటీవల చేసిన కామెంట్లపై సర్వత్రా చర్చ జరుగుతోంది. తిరుమలలో పని చేసే సిబ్బంది అందరూ హిందువులే ఉండాలని బీఆర్ఎస్ నాయుడు ఇటీవల ప్రకటించారు. దీనిపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. తిరుమలలో పూర్తిగా ..మిగతా 2లో

# ఏడాదికి ఫ్రీగా రెండు గ్యాస్ సిలిండర్లు

## మహిళలకు నెలకు రూ.2,100
## ఝార్ఖండ్ ఓటర్లపై బీజేపీ వరాల జల్లు
## ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా
## ఓటర్లపై హామీల వర్షం.. విపక్షాలపై విమర్శలు




న్యూఢిల్లీ, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): ఝార్ఖండ్అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. 'గోగో దీదీ పథకం' కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక భరోసా ఇస్తామని తెలిపింది. దీపావళి, రక్షాబంధన్ కానుకగా ఏడాదికి ఉచితంగా రెండు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ప్రకటించింది. ఝార్ఖండ్ యువతకు 2.87 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలతో సహా 5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు రాంచీలో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా సంకల్ప్ పత్ర పేరిట పార్టీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, సంజయ్ సేథ్, బీజేపీ ఝార్ఖండ్అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ పాల్గొన్నారు.

**'వారిని జైలుకు పంపుతాం'**

ఝారండ్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే పోటీ పరీక్షల పేపర్ లీకేజీలపై సీబీఐ, సిట్ విచారణ జరుపుతామని అమిత్ షా హామీ ఇచ్చారు. పేపర్ లీకేజీకి పాల్పడినవారిని జైలుకు పంపుతామని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు, గనుల కారణంగా నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కోసం కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సర్వామతపరమైన కోడ్ అంశంపై చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు.


**'సోరెన్ సర్కార్ హయాంలో గిరిజనులకు భద్రత లేదు'**

దేశంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైన రాజకీయ పార్టీ బీజేపీయేనని కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. మేనిఫెస్టో విషయంలో ఇతర పార్టీల కన్నా బీజేపీ భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను విస్మరించకుండా నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ ప్రభుత్వ హయాంలో ఝారండ్‌లోని గిరిజనులకు భద్రత లేదని విమర్శించారు. సంతాల్ పరగణాలో గిరిజనుల సంఖ్య నానాటికీ తగ్గిపోతోందని ఆరోపించారు.

"చొరబాటుదారులు ఝార్ఖండ్వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లి చేసుకుంటున్నారు. ఇలాంటి వాటిని ఆపకపోతే ఝార్ఖండ్సంస్కృతి ప్రమాదంలో పడుతుంది. అలాగే ఆడబిడ్డలకు భద్రత ఉండదు. ఝారండ్‌లో ఈ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చేవే కావు. రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ఎన్నికలు. చొరబాటుదారులు, అవినీతిని ప్రోత్సహించే ప్రభుత్వం కావాలా? అభివృద్ధి, సరిహద్దులను కాపాడే మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ కావాలా? ఝారండ్‌లో బీజేపీ ప్రభుత్వం త్వరలో ఏర్పడుతుంది. చొరబాటుదారులను తరిమికొడతాం. అందుకు కొత్త చట్టాన్ని తెస్తాం. మహిళల నుంచి లాక్కున్న భూమిని తిరిగి వారికి ఇచ్చేస్తాం. ఝార్ఖండ్మహిళలకు భద్రత కల్పించడంలో హేమంత్ సోరెన్ విఫలమయ్యారు" అని అమిత్ షా ఆరోపించారు.

**'రాష్ట్ర ప్రజలు బీజేపీ హామీలను నమ్మరు'**

మరోవైపు, బీజేపీ మేనిఫెస్టోపై జేఎంఎం పార్టీ విమర్శలు గుప్పించింది. "బీజేపీ ఇచ్చిన హామీలను ఝార్ఖండ్ప్రజలు నమ్మరు. గతంలో బీజేపీ పాలనను రాష్ట్ర ప్రజలు చూశారు. వారి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదు. మహిళల అక్రమ రవాణా కూడా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి బొగ్గు రాయల్టీని ఇంకా ఇవ్వలేదు" అని జేఎంఎం నాయకురాలు మహువా విమర్శించారు.



# బంగ్లాదేశ్‌కు ఆల్టిమేటం

మొదటి పేజీ తరువాయి...

బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు, అదానీ పవర్‌కు మధ్య ఏమైనా సెటిల్మెంట్ జరిగిందా? అన్న విషయమై క్లారిటీ మిస్ అయ్యింది. బకాయిలు చెల్లించడంతోపాటు సెక్యూరిటీ ఆఫ్ పేమెంట్ కోసం సుమారు రూ.1500 కోట్ల (170 మిలియన్ డాలర్లు)కు అక్టోబర్ 31 లోగా లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేయాలని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు అదానీ పవర్ డెడ్ లైన్ పెట్టింది. కృషి బ్యాంకు ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టింది. కానీ ఇది పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ లో భాగం కాదని బీపీడీబీ వర్గాలు తెలిపాయి. డాలర్ల కొరత వల్ల విద్యుత్ బకాయిలు చెల్లించక పోవడానికి మరో కారణం అని ఆ వర్గాల కథనం. ఫలితంగా అక్టోబర్ 31 నుంచి జార౦ండ్ లోని గొడ్డా పవర్ ప్లాంట్ నుంచి 1496 మెగావాట్ల విద్యుత్ బదులు 724 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసింది. ఇటీవల రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్న బంగ్లాదేశ్ లో ఆర్థిక సమస్యలు కూడా ఉన్నట్లు కనిపిస్తున్నది. గత నెలలో సుమారు 90 మిలియన్ల డాలర్ల విద్యుత్ బిల్లుల బకాయిలను అదానీ పవర్ కు బీపీడీబీ చెల్లించినట్లు సమాచారం. నెలవారీ 90-100 మిలియన్ డాలర్ల విద్యుత్ బిల్లులకు కేవలం 20-50 మిలియన్ డాలర్లు మాత్రమే చెల్లిస్తూ రావడం వల్లే బకాయిలు పెరిగిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక, రాజకీయ సంక్షోభం నేపథ్యంలో బంగ్లాదేశ్ పవర్ సంస్థలు పవర్ పర్చేజింగ్ తగ్గించుకుంటున్నాయి. ఎన్టీపీసీతోకూడిన జాయింట్ వెంచర్ బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్ షిప్ పవర్ కంపెనీ సైతం బొగ్గు కొరత వల్ల సగానికంటే తక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నది. అదానీ పవర్ తయారు చేసే విద్యుత్ మీద యూనిట్ కు రూ.10-12 పలుకుతుంది. ఇండోనేషియా, ఆస్ట్రేలియాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బొగ్గుతో తయారు చేస్తున్న విద్యుత్ చార్జీలు కాస్త ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

# ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశ ప్రగతి

## పాలమూరు పార్లమెంట్ కన్వీనర్ బిజెపి కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి
## భారీ స్థాయిలో సభ్యత్వ నమోదును చేపడతాం : దేవరకద్ర బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి



పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న పవన్ కుమార్ రెడ్డి

కొత్తకోట, నవంబర్ 3(ప్రభాత ఉదయం) ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని పాలమూరు పార్లమెంట్ బిజెపి కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం కొత్తకోట పట్టణ కేంద్రంలో మదనాపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి , నవీన్ రెడ్డి సమక్షంలో జరిగిన కొత్తకోట పట్టణ , మదనాపురం మండలాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంటు కన్వీనర్ డొకూరు పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం విస్తృతంగా చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు.ప్రతి బూతులో 200కు పైగా సభ్యత్వాలు నమోదు చేయించాలని ఆయన సూచించారు.ప్రతి కార్యకర్త 100కు పైగా సభ్యత్వాలు నమోదు చేయించిన కార్యకర్తకు క్రియాశీల సభ్యత్వం లభిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటి చేయడానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీనియర్ నాయకులు దాబా శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ భరత్ భూషణ్, నాయకులు, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ నారాయణరెడ్డి, మండల, గ్రామ బిజెపి పదాధికారులు కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పైసా పైసా కూడబెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి...

అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీని తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు.

## టీటీడీ చైర్మన్ కొత్త నిర్ణయం..

# రాజాసింగ్ స్పందన

మొదటి పేజీ తరువాయి...


హిందువులే పనిచేయాలనడం సరైన నిర్ణయమేనని రాజాసింగ్ తమ మద్దతు ప్రకటించారు. టీటీడీ కొత్త ఛైర్మన్ బీఆర్ నాయుడు మంచి నిర్ణయం తీసుకున్నారని రాజాసింగ్ అభినందించారు.

ఇదే క్రమంలో ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఘాటు కౌంటర్ ఇచ్చారు. అయితే.. టీటీడీలో, కాశీ బోర్డులో హిందూయేతరులకు స్థానం లేనప్పుడు వక్ఫ్ బోర్డులో మాత్రం ఇతరుల ప్రమేయం ఎందుకంటూ అసదుద్దీన్ ఇటీవల ప్రశ్నించారు. టీటీడీలో అన్యమస్తులు ఉండొద్దని చెప్తున్నారని... అలాంటప్పుడు వక్ఫ్ బోర్డులో కూడా నాన్ ముస్లింలను ఎలా నియమిస్తారంటూ అసదుద్దీన్ ప్రశ్నించారు. ముస్లిమేతరులను చేర్చాలనే ఉద్దేశంతోనే మోడీ సర్కార్ వక్ఫ్ బోర్డు సవరణలు తీసుకొచ్చిందని ఆరోపించారు.

కాగా.. అసదుద్దీన్ చేసిన ఈ వ్యాఖ్యలపై రాజాసింగ్ స్పందించారు. వక్ఫ్‌బోర్డ్‌తో టీటీడీని పోల్చడం ఎంతమాత్రం సరికాదన్నారు. 1947లో అసలు వక్ఫ్‌బోర్డ్‌కు ఎన్ని భూములు ఉన్నాయని రాజాసింగ్ ప్రశ్నించారు. హిందూ రైతుల నుంచి ముస్లింలు పెద్ద ఎత్తున భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వక్ఫ్ భూములపై తర్వలో మంచి చట్టం రాబోతోందంటూ అసదుద్దీన్‌కు కౌంటర్ వేశారు.

అయితే.. కొత్తగా నియమితులైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు.. ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో కేవలం హిందువులే పని చేయాలని బీఆర్ నాయుడు ప్రకటించారు. కాగా.. ఇప్పటికే టీటీడీలో ఉన్న ఇతర మతాలకు చెందిన సిబ్బందిని వేరే ప్రభుత్వ శాఖలకు పంపాలా..? వీఆర్ఎస్ ఇవ్వాలా అనే విషయాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పుకొచ్చారు. తిరుమలలో పనిచేసే ప్రతి ఒక్కరూ హిందువులై ఉండాలని.. అదే తన మొదటి ప్రయత్నం అవుతుందంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇందులో చాలా సమస్యలు ఉన్నాయని.. వాటిన్నింటినీ పరిశీలించాలని బీఆర్ నాయుడు తెలిపారు.

వెంకటేశ్వర స్వామి భక్తుడైన తనను టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా నియమించడం ఒక విశేషంగా భావిస్తున్నట్లు బీఆర్ నాయుడు తెలిపారు. తనకు బోర్డు సారథ్య బాధ్యతలు అప్పగించినందుకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వంలోని ఇతర నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# చెరువులోకి దూసుకెళ్లిన కారు

## ఎనిమిది మంది దుర్మరణం

న్యూఢిల్లీ, నవంబర్ 3 (ప్రభాత ఉదయం): ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. బలరాంపూర్ జిల్లాలో అదుపు తప్పి కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు. శనివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. సంఘటనా స్థలంలోనే పలువురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. రాజ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధా బాగీచా ప్రధాన రహదారిపై ఓ మలుపు వద్ద ఎస్‌యూవీ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్‌తో పాటు మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతులు లారిమా నుంచి పొరుగునే ఉన్న సూరజ్‌పూర్ జిల్లాకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అయితే, వాహనం వేగంగా వెళ్లడంతోనే నియంత్రణ కోల్పోయి చెరువులోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని క్రేన్ సహాయం బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో డ్రైవర్ సహా ఎనిమిది మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఓ మహిళ, మరో చిన్నారి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.




ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు దీపావళి స్వీట్లు అందజేస్తున్న నాట్కో కంపెనీ ప్రతినిధులు

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నాట్కో ప్రతినిధులు

నందిగామ, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) నందిగామ మండలం మేక గూడ నాట్కో పరిశ్రమ హెచ్ ఆర్ మేనేజర్ సత్యనారాయణ, సాంబశివరావు లు షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి స్వీట్ అందజేసి, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి. రఘు, జాండగూడెం సుదర్శన్ గౌడ్ ,మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్ తదితరులున్నారు.

# రాజేంద్రనగర్ మన్నా చర్చిలో ఘనంగా వరల్డ్ సండే స్కూల్ డే వేడుకలు

## పాస్టర్స్ అప్రిషియేషన్ డే సందర్భంగా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతిలకు సన్మానం



పాటలు పాడుతున్న సండే స్కూల్ చిన్నారులు



శుభములు తెలియజేస్తున్న సిస్టర్ సీహెచ్ ప్రభావతి



సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్



పాస్టర్స్ అప్రిషియేషన్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతిలను సన్మానిస్తున్న కుటుంబ సభ్యులు , సంఘ సభ్యులు

బుద్వేల్, నవంబరు 3(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో ఆదివారం వరల్డ్ సండే స్కూల్ డేను నిర్వహించారు. చర్చ్ పాస్టర్ సీహెచ్ జాన్ మోజెస్ – సిస్టర్ సిహెచ్ ప్రభావతి ల ఆధ్వర్యంలో సండే స్కూల్ చిన్నారులు పాటలు పాడి నృత్యాలు చేశారు . బైబిల్ కంటస్థ వాక్యాలు అప్ప చెప్పారు . ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ఆలిండియా క్రిస్టియన్ కాంగ్రెస్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం బైబిల్ సందేశాలను అందజేశారు. క్రైస్తవ జీవితంలో ముందుకు సాగుతున్న వారు యేసయ్యను సమాజంగా కూడి అలయక నిత్యం ప్రార్థన చేయాలన్నారు. బైబిల్ గ్రంథం అంతా ప్రేమ గురించి బోధిస్తుందని ప్రతి ఒక్క విశ్వాసి, సేవకులు దేవుని ప్రేమ కలిగి ఒకరికొకరు సహకారులుగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. ప్రేమ ఉన్నవారికి గర్వం, డాంబికం, అహంకారం, ఉండవన్నారు. దేవునిలో ఆయన వాక్యానుసారంగా నడుస్తూ ప్రేమ కలిగి జీవించినట్లయితే మంచిదని సూచించారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి లు సంఘ సభ్యులకు, సండే స్కూల్ చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### సంఘ కాపరులకు సన్మానం :

పాస్టర్స్ అప్రిసియేషన్ డే సందర్భంగా రాజేంద్రనగర్ మున్నా ఫుల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతీ లను కుటుంబ సభ్యులు, బంధువులు, సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ తల్లి సిస్టర్ కృపారత్నం, సోదరి సిస్టర్ విజయ, మేనల్లుడు బ్రదర్ గ్లాడీ ప్రేమ్సన్, మన్న చర్చికి చెందిన బ్రదర్ పాల జోబ్ తదితరులు పాల్గొన్నారు.



బైబిల్ సందేశాలను అందజేస్తున్న విజయనగరం కు చెందిన రెవరెండ్ డాక్టర్ ప్రేమానందం



మాజీ మంత్రి సబితా రెడ్డి తో సమావేశమైన బాబుల్ రెడ్డి నగర్ టిఆర్ఎస్ నాయకులు

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డిని కలిసిన బాబుల్ రెడ్డి నగర్ బిఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, నవంబర్ 3(ప్రభాత ఉదయం) మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ యువ నేత కార్తీక్ రెడ్డిని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ బి ఆర్ ఎస్ నాయకులు దీపావళి పండుగ పురస్కరించుకుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని కార్యకర్తలు ధైర్యంగా ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి కోసం పోరాడాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం పని చేయాలన్నారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ ,రాము యాదవ్ ,సోమ శ్రీనివాస్ గుప్తా ,రాజేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్,అక్కెం రఘు యాదవ్ ,కొంపల్లి జగదీష్ ,సోమ సందీప్ గుప్తా, రవి ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్ ,ఈశ్వర్, వెంకటేష్, భాస్కర్, మహేష్ ,ఋషి ,కోట్ల ఉమా, సరస్వతి ,కోట్ల కల్పన కురువ పెంటమ్మ ,చంద్రకళ, బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బాబు రెడ్డి నగర్ నాయకులతో మాజీ మంత్రి సబితా రెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి



క్రీడా జెండాను ఎగురవేసి క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# విద్యార్థులకు క్రీడలతో భవిష్యత్తులో ఎంతో దోహదం: ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర, నవంబరు 3(ప్రభాత ఉదయం): విద్యార్థులు క్రీడలలో రాణించినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో నిర్వహిస్తున్న 68 ఎస్ జి ఎఫ్ అండర్ 17 గర్ల్స్, అండర్ 19 బాయ్స్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై టోర్నీని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ కి పలికిన క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలు కల్చరల్ ప్రోగ్రామ్స్క్రీడాకారులు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించక 19 ఏళ్ళు గడుస్తుందని, రాచాల గ్రామం అంటే నియోజకవర్గంలోనే క్రీడాలకు ప్రసిద్ధిగాంచిందని, గత ప్రభుత్వంలో ఇదే గ్రామానికి చెందిన క్రీడాల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఉన్నప్పుడు ఈ గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించాలని క్రీడాభిమానులు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. కానీ తాము క్రీడాభిమానుల కోరికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ఈ పోటీల కోసం పలు జిల్లాలు పోటీపడిన సీఎం రేవంత్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు.గత నెలలో స్పోర్ట్స్ డే సందర్భంగా తాను గచ్చిబౌలి స్టేడియం కు వెళ్ళినప్పుడు స్టేడియం కు మరమ్మత్తులు జరుగుతుంటే... అట్టి పనుల గురించి అరా తీస్తే గత ప్రభుత్వం గచ్చిబౌలి స్టేడియాన్ని క్రీడాలకు కాకుండా ఈవెంట్స్ కు వినియోగించేదాన్ని తెలిసిందన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా గాలికి వదిలేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత క్రీడాలకు ప్రాధాన్యమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి 364 కోట్లు కేటాయించారని, జిల్లాకు స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పలా ప్రణాళికలు సిద్ధం చేశారని, త్వరలో గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ నిర్వహించబోతున్నామని తెలిపారు.క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలని, ఓటమి గెలుపుకు నాంది అని తెలిపారు. ఇక్కడికి విచ్చేసిన క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించి, పోటీలను వీక్షించి, క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.



క్రీడల పోటీలలో పాల్గొననున్న జట్లతో ఎమ్మెల్యే జిఎంఆర్



బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీ చక్రాన్ని బహుకరిస్తున్న భక్తులు

# కట్టమైసమ్మ దేవాలయానికి "శ్రీ చక్రం"బహుకరించిన హరికిషన్ - కల్పన కుటుంబ సభ్యులు

బుద్వేల్, నవంబరు 3(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ టీచర్స్ కాలనిలో కొలువై ఉన్న శ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి భక్తులు శ్రీ చక్రాన్ని బహుకరించారు. స్థానిక భక్తులైన ఓగిరాల హరికిషన్ – కల్పన కుటుంబ సభ్యులు.శ్రీ చక్రానికి రూ. 16 వేలు ఖర్చు అయ్యిందని, అమ్మవారి దేవాలయానికి, శ్రీచక్రం బహుకరించడం, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఆదివారం ఉదయం దేవాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చరానల మధ్య శ్రీ చక్రానికి, క్షీరాభిషేకం, కుంకుమార్చన, హారతులు, నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో హరికిషన్–కల్పన కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,కోరని శ్యామ్, కోరని నరేందర్, టీచర్స్ సురేష్, కోరని బాలు, పోతురాజు రామకృష్ణ, పి.నర్సింహా , శివ, కృష్ణంరాజు, సుమిత్ర,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం: ఏడీఈ సత్యనారాయణ

రాజేంద్రనగర్, నవంబర్ 3(ప్రభాత ఉదయం): ప్రజల నుంచి స్వీకరించిన విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సబ్ డివిజన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లిలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం వస్తుందని, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బుద్వేల్లో సామర్థ్యం పెంచాలని, ఎం ఎం పహాడీ ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు దుర్గాప్రసాద్, మల్లేష్ రాజ్, అమర్ సింగ్, సబ్ ఇంజనీర్ రమేష్లు పాల్గొన్నారు.



బుద్వేల్లో విద్యుత్ సమస్యపై వినతి పత్రం అందజేస్తున్న శ్రీధర్

# వినియోగదారుల విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం: ఎస్ ఈ శ్రీరామ్ మోహన్

శంషాబాద్, నవంబర్ 3(ప్రభాతవార్త) విద్యుత్ వినియోగదారుల నుండి స్వీకరించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ. డి. శ్రీ రామ్మోహన్ అన్నారు. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శంషాబాద్ విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు తమ తమ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఎస్సీ శ్రీరామ్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందజేస్తుందని వినియోగదారులు సంస్థకు చెల్లించాల్సిన బిల్లులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పాటున అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు షేక్ భాషా, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ కు వినతి పత్రం అందజేస్తున్న వినియోగదారులు

# రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర, నవంబర్ 3(ప్రభాత ఉదయం)రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం పరిధిలోని దామగ్నపూర్, ఫర్దిపూర్ గ్రామాలలో కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు , అధికారులతో కలసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయన్నారు.ఈ సీజన్ నుండే సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని, ఏ వన్ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2320, సన్న వడ్లకు రూ. 2820 మద్దతు ధర గా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని అన్నారు. నాడు ప్రతిపక్షంలో కల్లాలకు కాంగ్రెస్ పేరుతో రైతుల కష్టాలను స్వయంగా చూసి, రైతులెవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుండి తాలు, తరుగు పేరిట 5 నుండి 6 కిలోల ధాన్యాన్ని రైతుల నుండి దోచుకునేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వమని తెలిపారు, గతంలో మాదిరిగా తాలు పేరుతో ధాన్యంలో కోతలు పెట్టొద్దని హెచ్చరించారు, ధాన్యం కొనుగోళ్లు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, గన్ని బ్యాగులు అవసరం ఉంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులను కోరారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా జియంఆర్ పేర్కొన్నారు.



కౌకుంట్ల మండలం ముచ్చింతలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

# విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం: సీజీఎం పాండ్యా నాయక్

### విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి: విద్యుత్ సైబర్ సిటీ ఎస్ ఈ చంద్రశేఖర్

### విద్యుత్ స్తంభాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం పరిష్కరించండి: వినియోగదారులు

### విద్యుత్ స్తంభాలను తొలగించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలి

కూకట్‌పల్లి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని టి జి ఎస్ పి డి సి ఎల్ ఆర్ జోన్ సిజిఎం పాండ్యా నాయక్ అన్నారు. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఎస్ ఈ చంద్రశేఖర్ తో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాహనదారులకు ట్రాఫిక్ జామ్ నుండి విముక్తి కలిగించాలని వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా సిజిఎం పాండ్యా నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు నిరంతరం, నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి విద్యుత్ సమస్యలపై వినతి పత్రం అధికారులకు అందజేశారు. కాలనీలో మరి కొన్ని కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్ల వెంబడి ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి రోడ్లు సౌకర్యంగా ఉంటుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఉషా ముల్లపూడి రోడ్ లో రోడ్డుకి ఇరువైపులా విద్యుత్ స్తంభాలు రోడ్డుపైన ఉండటం వలన ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయము ఏర్పడుతుందని, వెంటనే అధికారులను రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి, కాలనీలో కేబుల్ వైర్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను కోరారు.



సిజిఎం పాండ్యా నాయక్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వినియోగ దారుడు

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం




కొత్తకోట, నవంబర్ 3(ప్రభాత ఉదయం)అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతీయేడాది కార్తీకమాసం అయ్యప్ప దీక్షదారులకు ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమం ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లోని భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రంలో అయ్యప్ప సేవాసమితి వ్యవస్థాపకులు శీ గోపాలకృష్ణ గురుస్వామి పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమం నేటి నుండి జనవరి 14వ తెదీ వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో పట్టణం లోని అయ్యప్ప దీక్షాదారులతో పాటు ఉత్తర, తెలంగాణ, ప్రాంతం నుండి శబరిమల యాత్రగా వెళ్లే పాదయాత్ర స్వాములకు , వాహనములలో వెళ్లే యాత్రికులకు తిరుగు ప్రయాణంలో స్వస్థలాలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీరోజు దాదాపు 300 నుండి 500 మంది అయ్యప్పలకు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తులు అందరూ ఈ వకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు మాట్లాడుతూ గత పదకొండేళ్ళుగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నామని ఎనిమిదేళ్లు పట్టణం లోని మార్కండేయ ఆలయంలో పూర్తిచేసుకోవడం జరిగిందని,యాత్రికుల సౌకర్యార్థం జాతీయ రాహదారికి అనుకుని ఉన్న స్థలంలో ఆలయం ఏర్పాటు చేయాలనీ సంకల్పించి అక్కడే అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కార్తీక మాసం లో ఆలయ నిర్మాణ పనులను సైతం ప్రారంభిస్తామని తెలిపారు , ఆలయ నిర్మాణం కొరకు వనపర్తి గురు స్వామి దన్నాడ వెంకటేష్ రూ' 1,50,000 విరాళం చెక్కును ఇచ్చారు. అన్నదాన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి ప్రధాన అర్చకులు నాటరాజ్ తో పాటు కమిటీ సభ్యులు బలిజ లింగేశ్వర్ , పొగాకు అనీల్ కుమార్ , విశ్వనాథం గంగాధర్ , సత్యం సాగర్ , గుంత కళ్యాణ్ , వేముల సుధాకర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, కవీంధర్ రెడ్డి , ఉమా మహేశ్వర రెడ్డి , ఆకుల శ్రీనివాసులు , లక్ష్మీ నారాయణ , వారణాసి సతీష్ కుమార్ , భీమ కిషోర్ , భీమ చంద్రాకాంత్ , బాదం వెంకటేష్ , బాలస్వామి (కిరాణం) తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వరి భీమ్ రెడ్డి

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రామకృష్ణాపురం గ్రామ స్వర్గీయ మాజీ పటేల్ వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులు

కొత్తకోట, నవంబర్ 3(ప్రభాత ఉదయం) పేదల తిరుపతి కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కార్తీక మాస ఆరంభ రోజున శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి రాయ స్వామిని దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ మూల్లమాల రాజేశ్వరి భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మూలమల్ల సత్యనారాయణ రెడ్డి, నాగరాల లత రామేశ్వర్ రెడ్డి , రామకృష్ణాపురం గ్రామం బి ఆర్ ఎస్ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి లు పాల్గొన్నారు.



శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రామకృష్ణాపురం గ్రామం స్వర్గీయ మాజీ పటేల్ వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులు




## ప్రగతి నగర్‌లో జరిగే సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి

### జిల్లా కార్యదర్శి పి సత్యం

కూకట్‌పల్లి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) బాలానగర్‌లో సిపిఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చెయ్యాలని సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యడం లో కూకట్ పల్లి నియోజవర్గం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల ప్రజల సహకారం అందించాలని కోరారు. గత 3 సంవత్సరాలలో జరిగిన పోరాటాలు భవిష్యత్ లో జరిపే పోరాటాల తీర్మానాలను ఆమోదిస్తుందని, దేశంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తున్నాయి అని అన్నారు. ముఖ్యంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 5 నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి నియోజవర్గం లో 100పడకల ప్రభుత్వ హాస్పిటల్ లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాట్లు చెయ్యాలి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లను వెంటనే అమలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ రావు, జిల్లా కమిటి సభ్యులు వెంకట్ రామయ్య, ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, ఎం. శంకర్, ఎం. నరేష్,జిల్లా నాయకులు లింగస్వామి, ఏ. విజయ, శివ ప్రసాద్, పి. శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలి



మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కెఎల్ఆర్ కు వినతి పత్రం అందజేస్తున్న సిపి ఎం నాయకులు

బాలాపూర్, నవంబర్ 3(ప్రభాత ఉదయం) భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి ఆధ్వర్యంలో సిపిఐ బాలాపూర్ మండల పార్టీ నేతలు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో పారిశుద్ధ్యం, రోడ్లు,పచ్చదనం పరిశుభ్రత, కరెంటు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలతో పాటు వివిధ ప్రాజెక్టులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా ప్రజల సమస్యలు తీర్చే విధంగా అమలు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు ప్రత్యేకంగా ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయించాలని పగడ్బందీగా అవినీతికి తావు లేకుండా అర్హులైన వారిని గుర్తించి ఇల్లు లేని వారికి ఇండ్లు , ఇండ్ల స్థలాలు, పింఛన్లు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అలాగే సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మీ విజ్ఞప్తిని పరిశీలిస్తామని నియోజకవర్గం అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు అర్హులైన వారందరినీ గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందే విధంగా కృషి చేస్తానన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని పేదలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని , పార్టీలకతీతంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, లెనిన్ నగర్ సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శి పిచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.




దర్గాపై చద్దర్‌ను సమర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## అన్నీ మతాల సారాంశం ఒక్కటే

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) హైదర్ నగర్ గ్రామ పరిధిలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ ప్రజలు పెద్దయెత్తున నిర్వహించిన గ్యార్వీ వేడుకల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పర్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్నీ మతాలు, కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మత సామరస్యంతో అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. అన్నీ మతాల సారం ఒక్కటేనని, ఒకరికి ఒకరూ ప్రేమా ఆప్యాయతలతో సహాయపడుతూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదర్ నగర్ ప్రాంతం తనకు రాజకీయంగా పుట్టినిల్లు వంటిదన్నారు. ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్ నగర్ లో మొదలయ్యిందని అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగిందన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించిన హైదర్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు, పాఠశాలలకు, ప్రార్థన స్థలాల కోసం భూములను ఆరోజుల్లోనే ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మొహమ్మద్ గౌసుద్దీన్, గొట్టిముక్కల బాస్కర్ రావు, స్థానిక నాయకులు కలీమ్, నక్క శ్రీనివాస్, న్యాయవాది శ్రీకాంత్, నర్సింగరావు, వెంకటేష్, సలీమ్, మహిళ నాయకురాలు జుబేదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సానేం అర్జున్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## సానెం అర్జున్ గౌడ్‌కు నివాళులు అర్పించిన ప్రకాష్ గౌడ్, విశారదన్ మహారాజ్

శంషాబాద్, నవంబర్ 3. (ప్రభాత ఉదయం) టీపిసిసి కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్ తండ్రి దివంగత అర్జున్ గౌడ్ కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. డీఎస్పీ పార్టీ ప్రెసిడెంట్ విశారదన్ మహారాజ్ నివాళులు అర్పించారు. శ్రీనివాస్ గౌడ్ తండ్రి సానేం అర్జున్ గౌడ్ ఇటీవల మరణించగా ఆయన దశ దినకర్మను ఆదివారం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. డి.ఎస్.పి పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ హాజరై అర్జున్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అర్జున్ గౌడ్ కుమారులు శ్రీనివాస్ గౌడ్ అనిల్ గౌడ్ లను పరామర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.




## క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే టోర్నమెంట్లు

### గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్

శంషాబాద్, నవంబర్ 3. (ప్రభాత ఉదయం) పాలమాకులలో జరిగిన గుర్రంపల్లి వినయ్ కిషోర్ యాదవ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు జాతీయ ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ బహుమతులు అందజేశారు. గత వారం రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో వివిధ ప్రాంతాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. వారం రోజుల పాటు పూట పోటీగా సాగిన లీగ్ మ్యాచ్ లలో చివరకు రెండు జట్లు ఫైనల్ కు వచ్చాయి. విన్నర్స్ జట్టు కెప్టెన్ మహేష్ యాదవ్. వజ్రం లకు బహుమతులు అందజేసిన సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... క్రీడల పట్ల గ్రామీణ ప్రాంతాల యువకులను ప్రోత్సహించడం కోసం ప్రతి ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంతో ప్రతిభ ఉన్న యువకులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం వారి ప్రతిభకు సాన పెట్టడం కోసం ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విన్నర్. రన్నర్ జట్లకు బహుమతులతో పాటు నగదు కూడ అందజేయడం జరిగిందని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి ఎల్ ఎస్ ఫౌండేషన్ సభ్యుడు గుర్రంపల్లి మనోజ్ కుమార్ యాదవ్ . మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్ .. లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఊమ్లా నాయక్ . అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.